PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 78 | 01 బుధవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# మహా సీఎం ఫడ్నవీస్‌తో పవన్ భేటీ



- తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ
- రెండు ఆడపులులను ఇచ్చేందుకు సీఎం అంగీకారం

**ముంబయి,జూన్30(ప్రజాసీమ):** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ...మిగతా 2 లో...



## వైభవంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

- ధర్మపురిలో పుష్కర ఘాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**జగిత్యాల,జూన్ 30( ప్రజాసీమ):** గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యాఖ్యా నించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విద్యార్థులకు ఊరట

- హైకోర్టులో విచారణ జూలై 6కు వాయిదా

**హైదరాబాద్,జూన్ 30( ప్రజాసీమ):** ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది.

...మిగతా 2 లో...

## పారిశ్రామిక రంగంలో ఎపి ఊహించని ప్రగతి

- స్పేస్, డ్రోన్ సిటీల నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకూ పురోగతి
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్



**అమరావతి,జూన్ 30(ప్రజాసీమ):** స్పేస్, డ్రోన్ సిటీల నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఊహించని ప్రగతిని సాధించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గత ఐదేళ్ల పాలనతో పోలిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ఆంధప్రదేశ్ పారిశ్రామిక రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధప్రదేశ్‌లో పరిశ్రమల సంఖ్య పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ...మిగతా 2 లో...

## కొడాలి నానికి ఆంధ్రప్రదేశ్ ఊరట

- ప్రాసిక్యూషన్ చర్యలపై హైకోర్టు స్టే



**అమరావతి,జూన్ 30(ప్రజాసీమ):** మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ నేత కొడాలి నానికి ఆంధప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన ప్రాసిక్యూషన్ చర్యలపై హైకోర్టు స్టే విధించింది. అలాగే, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు కొడాలి నానిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ కేసు 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నమోదైంది. 2021 ఫిబ్రవరిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పై కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని ఉల్లంఘించినట్లుగా భావించిన ఆంధప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, ...మిగతా 2 లో...



## మామిడిరైతులు ఆందోళన చెందవద్దు

- ఈయేడు కూడా కేజీకి రై.4 చెల్లిస్తున్నాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ

**అమరావతి,జూన్ 30( ప్రజాసీమ):** మామిడి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. వారికి అండగా ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుం టోందని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఏడాది కూడా కూటమి ప్రభుత్వం రైతులకు కేజీకి రూ.4 చెల్లించి అండగా నిలిచిందని గుర్తుచేశారు.

...మిగతా 2 లో...

## మహిళలను విమర్శించ లేదు

- కావాలనే తన వ్యాఖ్యలను వక్రీకరించారు
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ



**అమరావతి,జూన్ 30(ప్రజాసీమ):** తాను ఎవరినీ కించపరిచే విధంగా మాట్లాడలేదని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేసారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసు కుంటు న్నారని వాపోయారు. 'మేకప్' అనే పదాన్ని ఉపయోగించినంత మాత్రాన మహిళా లోకాన్ని ఉద్దేశించి మాట్లా డినట్లుగా ఎలా భావిస్తారని ప్రశ్నించారు. తమ పార్టీ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, పార్టీ నేతలను విమర్శించ డానికి అవకాశం ఉంటే, తమకు కూడా రాజకీయ ప్రత్యర్థులపై స్పందించే హక్కు ఉందని అన్నారు. ...మిగతా 2 లో...

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

- మనం అభివృద్ధి చెందడమే కాదు..
- వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి
- గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**విశాఖపట్నం,జూన్ 30(ప్రజాసీమ):** దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళదవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యా ర్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాం క్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

...మిగతా 2 లో...

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్...

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ
- గనుల శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,జూన్30 (ప్రజాసీమ):** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ల[illegible]ైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగ నీస్, అల్యూమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్ట ంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. ...మిగతా 2 లో...



# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్...

మొదటిపేజీ తరువాయి

దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు పక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నా యన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు. రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం



గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదే శించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

మొదటిపేజీ తరువాయి

నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ భేటీ

మొదటిపేజీ తరువాయి

ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

# మామిడిరైతులు ఆందోళన చెందవద్దు

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కూడా కేజీకి రూ.4 ముందస్తు చెల్లించి మామిడి కొనుగోళ్లు కొనసాగిస్తున్నామని తెలిపారు. పంట దిగుబడి అధికంగా రావడంతో తాత్కాలికంగా కొనుగోళ్లపై ఒత్తిడి ఏర్పడిందని చెప్పారు. గత ఏడాది మామిడి రైతులకు సుమారు రూ.190 కోట్లు చెల్లించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కొనుగోళ్లలో జాప్యం జరిగితే సంబంధిత ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన వైసీపీ సానుభూతి కంపెనీలు కొనుగోళ్లలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించమన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రైతులను వైసీపీ.. రాజకీయాలకు వాడుకోవడం మానుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.




# కొడాలి నానికి ఆంధ్రప్రదేశ్ ఊరట

మొదటిపేజీ తరువాయి

కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని అప్పటి కృష్ణా జిల్లా ఎస్పీకి నివేదిక పంపింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2021 ఫిబ్రవరి 16న ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ కొడాలి నాని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు, ప్రాసిక్యూషన్ అనుమతిపై స్టే విధించడంతో పాటు, ప్రస్తుతం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో కొడాలి నానికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణలో మరిన్ని పరిణామాలు వెలుగులోకి రానున్నాయి.

# కావాలనే తెలంగాణపై బిజెపి కక్ష

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ పక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి గిట్టని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అదేపనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేసే మంచి పనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్,హరీష్ రావులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎవరిపైనా కక్షపూరిత చర్యలు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్లను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని మంత్రి ఎద్దేవా చేశారు. ఆశ ఉండడంలో తప్పులేదని, కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్.. ఒకే తాను ముక్కలని విమర్శించారు. కాళేశ్వరం అవినీతి, థర్మల్ పవర్ ప్లాంట్ల అక్రమాలపై సీబీఐ విచారణ కోరితే.. కేంద్రం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

# వైభవంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ధర్మపురిలోని పుష్కర ఘాట్లను మంత్రి అడ్లూరి పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గోదావరి పుష్కరాల కోసం ఏడాది ముందుగానే పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీ, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి అడ్లూరి చెప్పుకొచ్చారు. ధర్మపురి, కోటిలింగాల వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.117 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థలు, భక్తుల విశ్రాంతి కేంద్రాల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయనున్నామని స్పష్టం చేశారు. రద్దీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అత్యవసర వ్యవస్థలను బలోపేతం చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉన్న కన్‌స్టలెన్సీల సహకారంతో పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించడమే తమ లక్ష్యమని వివరించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# పారిశ్రామిక రంగంలో ఎపి ఊహించని ప్రగతి


మొదటిపేజీ తరువాయి

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక విధానాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల గడిచిన రెండేళ్లలోనే ఏకంగా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే 24.3 శాతం వాటాను దక్కించుకొని దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని మంత్రి గర్వంగా ప్రకటించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మంత్రి టీజీ భరత్ వివరించారు. ఇందులో భాగంగా నిర్వహించిన 18 ఎస్ఐపీబీ సమావేశాల్లోనే దాదాపు రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడు లకు లైన్ క్లియర్ చేస్తూ అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర యువతకు పది లక్షల ముప్పై రెండు వేల (10.32 లక్షలు) కొత్త ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా 26 నూతన విధానాలను ప్రకటించగా, అందులో పరిశ్రమల శాఖే స్వయంగా 6 కీలక పాలసీలను తీసుకొచ్చిందని గుర్తుచేశారు. క్వాంటం వ్యాలీ, ప్రతిష్టాత్మక స్టీల్ ఎ÷-లాంట్, స్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో పాటు సర్క్యులర్ ఎకానమీ పాలసీలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై విద్యార్థులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-9లోని నాలుగు నిబంధనల అమలుపై తాత్కాలికంగా స్టే విధించింది. హైకోర్టు జారీ చేసిన ఈ మధ్యంతర ఉత్తర్వులు జులై 6వ తేదీ జరిగే తదుపరి విచారణ వరకు అమల్లో ఉంటాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో సంబంధిత విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి సంబంధించిన వివిధ అంశాలపై పిటిషనర్లు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలోని కొన్ని నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 6వ తేదీ జరగనున్న తదుపరి విచారణలో ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలను పరిశీలించనుంది. అనంతరం హైకోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఈ కేసు తీర్పు రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు, విద్యాసంస్థలపై ప్రభావం చూపే అవకాశముండటంతో ఆసక్తి నెలకొంది.



# మహిళలను విమర్శించ లేదు

మొదటిపేజీ తరువాయి

గుడివాడ అమర్‌నాథ్ రాష్ట్ర రాజకీయాలు, మహిళల భద్రత, హోంశాఖ పనితీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సాయి కృష్ణ తల్లి ఎదుర్కొంటున్న బాధను చూసి మహిళా లోకం మొత్తం బాధపడుతోందని అమర్‌నాథ్ అన్నారు. అలాగే, ఒక ఎమ్మెల్యే మహిళను మోసం చేసి గర్భస్రావానికి కారణమయ్యారనే ఆరోపణలు వచ్చినప్పటికీ, ఆ అంశంపై హోంమంత్రి స్పందిం చలేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఇదివరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని చెప్పారని గుర్తు చేశారు. ఆ వ్యాఖ్యలు చేసిన తర్వాత ఎంతమంది మహిళలను తిరిగి గుర్తించి వారి కుటుంబాలకు చేర్చారో చెప్పాలని ప్రశ్నించారు. హోంశాఖ పనితీరుపై కూడా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. డిప్యూటీ సీఎం, డిప్యూటీ స్పీకర్ సైతం హోంమంత్రి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక మహిళపై నడిరోడ్డుపై దాడి జరిగినా సమర్థవంతమైన చర్యలు తీసుకోలేకపోతే హోంమంత్రి పదవిలో ఉండటం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. మహిళల గౌరవం గురించి తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన ఆయన.. రాజకీయ విమర్శలకు తాము కూడా అదే స్థాయిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈసారి అరే తురే అంటూ మాట్లాడితే మళ్లీ అదే స్థాయిలో స్పందన ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. రాజకీయ పరిణా మాలపై మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జగన్ పాద యాత్ర ప్రారంభ మవు తుందని తెలుపుతూ.. జగన్ పాదయాత్ర ప్రారంభమైతే అది అధికార కూటమికి 'పాడే యాత్ర'గా మారుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై హోంశాఖ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, శాఖలో జరుగుతున్న అవినీతి అంశాలను బయటపెడతానని అమర్‌నాథ్ తెలిపారు. తాను ప్రశాంతంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రత్యర్థుల చర్యల వల్ల స్పందించాల్సిన పరిస్థితి వచ్చిందని



# రాజీవ్ నగర్‌కాలనీ లో జోరుగా ఎస్ ఐ ఆర్ సర్వే

## బీఎల్‌వోల పనితీరును పరిశీలించిన వైఎస్‌ఆర్సిపి నాయకులు..

**పీలేరు (ప్రజాసీమ) :**

పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) కార్యక్రమం మంగళవారం విస్తృత స్థాయిలో కొనసాగింది. బీఎల్‌వోలు ఇమ్రాన్, రాము ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడం, అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టడం వంటి ప్రక్రియలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల కన్వీనర్ కాలనీ చిన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజు నాయక్ సర్వే నిర్వహిస్తున్న ప్రాంతాలను సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బీఎల్‌వోలతో మాట్లాడి సర్వే పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమగ్ర ఓటరు జాబితా తయారీలో ూ×= సర్వే కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఓటర్లు సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించి, అవసరమైన పత్రాలు సమర్పించి తమ వివరాలను సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు అధికారులచే స్థలపరిశీలన

## - అవకాశాలు, సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లాలో రవాణా,నిల్వ,వ్యవసాయ ఉత్పత్తుల నిర్వహణకు అనుకూలంగా కురబలకోట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ (ఎంఎంఎల్పీ) ఏర్పాటు అవకాశాలపై సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. మదనపల్లి ప్రాంతానికి అనుకూలంగా లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు గతంలో వివిధ ప్రాంతాలను పరిశీలించినప్పటికీ,ప్రస్తుతం కురబలకోట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతం అందుబాటులో ఉన్న భూమి,రవాణా సౌకర్యాలు,రైల్వే అనుసంధానం పరంగా అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు జేసి తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.రైల్వే భూమిలో గిడ్డంగులు,లాజిస్టిక్స్ సదుపాయాలు,సివిల్ సప్లైస్ నిల్వ కేంద్రాలు,వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు. అవసరమైతే అదనపు భూమి సేకరణ (ఎల్‌ఏ) ద్వారా ప్రాజెక్టుకు అవసరమైన భూభాగాన్ని సమకూర్చే అంశంపై కూడా జేసి అధికారులతో చర్చించారు. ప్రతిపాదిత లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో వ్యవసాయ ఉత్పత్తులు,ధాన్యం నిల్వ,రవాణా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారడంతో పాటు దూరప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా సివిల్ సప్లైస్,వ్యవసాయ రంగాలకు సంబంధించిన గిడ్డంగులు స్థానికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని జేసీ పేర్కొన్నారు. స్థల అవసరం, విస్తీర్ణం,రైల్వే అనుసంధానం,భూసేకరణ అవసరాలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆమోదం అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,తహశీల్దారు ధనుంజయులు,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్,వ్యవసాయ శాఖ అధికారులు,రైల్వే శాఖ ప్రతినిధులు,రెవెన్యూ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా డిప్యూటీ ఎంపీడీఓ పదవీ విరమణ

## సిద్దవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి

**సిద్దవటం (ప్రజా సీమ)**

43 సంవత్సరాలు విధులు నిర్వహించి డిప్యూటీ ఎంపీడీఓ పదవీ విరమణ పొందడం అభినందనీయమని సిద్దవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి తెలిపారు. సిద్దవటం ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో డిప్యూటీ ఎంపీడీఓ గా పనిచేసే దొమ్మరాజు రవీంద్రవర్మ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఫణి రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమన్నారు. రికార్డ్ అసిస్టెంట్ గా విధి నిర్వహణలో చేరి 43 సంవత్సరాల పాటు సౌమ్యులుగా, విధుల పట్ల అంకితబావంతో ఆయన పని చేశారని కొనియాడారు. వారి జీవితంలో సుఖ సంతోషాలతో విలసిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మెహతాబ్ యాస్మిన్, కార్యాలయ ఎఓ సోమశేఖర్, ఎపిఓ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా పసుపులేటి శశి కుమార్ జన్మదిన వేడుకలు

## - వెలుగు దివ్యాంగ చిన్నారులు,వృద్ధులకు పండ్లు పంపిణీ





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,పసుపులేటి పార్వతమ్మల కుమారుడు చార్టెడ్ అకౌంటెట్,యువ నాయకుడు పసుపులేటి శశికుమార్ పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా పసుపులేటి చలపతి దివ్యాంగులను మరియు వృద్దులను ప్రేమతో పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కుమారుడు శికుమార్ పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కేట్ చేసి పిల్లలు,వృద్దులకు కేక్ మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ నా కుమారుని పుట్టినరోజు వేడుకను వెలుగు సంస్థలో దివ్యాంగుల,వృద్ధుల మధ్య జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. వెలుగు సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మిలు దివ్యాంగులైన చిన్నారులు,వృద్ధులకు అందిస్తున్న సేవలు అమోఘమని,వెలుగు సిబ్బంది సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో వెలుగు సంస్థకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శికుమార్ పుట్టినరోజు వేడుకను మా వెలుగు సంస్థలో జరుపుకున్నందుకు మాజీ సర్పంచ్ చలపతికి,వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. చార్టెడ్ అకౌంట్ గా బెంగళూరులో స్థిరపడి,సేవా కార్యక్రమాలను శశి కుమార్ తనదైన పాత్ర పోషిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా పేరు సంపాదించుకున్నాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాయి శేఖర్ రెడ్డి,కనుగొండ,మురళి మోహన్ నాయుడు,బీవైఎస్ పునీత్,మాజీ ఉపసర్పంచ్ నాగరాజు,చిప్పిలి వెంకటేష్,సద్దల హరి,చిరు,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వెలుగు చిన్నారులు,వృద్దులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు తమ ఓటును పరిరక్షించుకోవాలి..

## "సర్" కార్యక్రమంలో ప్రజలకు పిలుపునిచ్చిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.





**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**

సర్ ( స్పెషల్ ఎంట్రెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా రైల్వే కోడూరు మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి పంచాయతీ అనంత రాజుపేట గ్రామపంచాయతీ మరియు ఉప్పరపల్లి హరిజనవాడ గ్రామం నందు సంబంధిత బిఎల్వోలు బి ఎల్ ఏ లతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలన దరఖాస్తులు స్వీకరణ చేబట్టిన వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా ఎన్యూ మరేషన్ ఫారాలలో అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా బివిల్ఓ మరియు బిఎల్ఏలకు అందజేసి తమ ఓటును ప్రజలందరూ పరిరక్షించుకోవాలని ధ్వజా రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు (ఓటర్లకు ) సూచించారు. సర్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి జడ్పిటిసి రత్నమ్మ, మాజీ మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు కొరెడ్డి సిద్దయ్య, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, తేజరెడ్డి, తల్లెపు వెంకటయ్య ప్రతాపరెడ్డి, మల్లు కృష్ణారెడ్డి అనంతరాజుపేట నాని, సర్పంచ్ చెంగల్రెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ సలాం, ఆర్ విరమణ, గోపి ఆనంద్ యాదవ్, సుబ్రమణ్యం రాజు ఎంపీటీసీలు నూక మహేశ్వర రెడ్డి, బందారు మల్లి ఖార్జున, బొజ్జయ్య శ్రీనివాసరెడ్డి, రమణ రెడ్డి, శివ రెడ్డి, చంద్ర, బత్తిన ఆనంద్ యాదవ్, కంభం శ్రీనివాసులు రెడ్డి, నరసింహులు బత్తల సుబ్రహ్మణ్యం, బైరెడ్డి అనిల్ రెడ్డి, ఖమ్మం శ్రీనివాసులు రెడ్డి కొంచెం మరియు శివారెడ్డి,సంటి నాగరాజు, లక్ష్మిపతి

# పోలీసు శాఖలో పనిచేసిన వారు నేటి తరానికి ఆదర్శం

## - పోలీసు వృత్తిలో అంకితభావమే నిరంతర ప్రేరణ- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**




దశాబ్దాలపాటు క్రమశిక్షణ,అంకితభావంతో పోలీస్ శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులు ఆదర్శనీయులని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జూన్ నెలాఖరుతో పదవీ విరమణ పొందిన ఏఎస్ఐలు జె.ఎన్.ఎ. బాషా (మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్),పి.మోసెస్ (ములకలచెరువు పోలీస్ స్టేషన్),హెడ్ కానిస్టేబుల్ కె.మదన మోహన్ రెడ్డి (కలికిరి పోలీస్ స్టేషన్)లకు ఎస్పీ ఘనంగా సన్మానం చేసి,జ్ఞాపికలు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ,కుటుంబానికి దూరంగా ఉండి శాంతిభద్రతల పరిరక్షణలో వీరు అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. 1984లో పోలీస్ శాఖలో చేరిన,ఈ ముగ్గురు సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో పనిచేస్తూ వ్యవస్థకు వీరు చేసిన సేవలు ఎంతో విలువైనవని,నాటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటూ వీరు నిర్వర్తించిన విధులు నేటి పోలీసులకు మార్గదర్శకమని చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇకపై కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాము పదవీ విరమణ పొందినా ఎల్లప్పుడూ పోలీస్ కుటుంబ సభ్యులేనని,ఏ సమస్య ఎదురైనా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసానిచ్చారు. తమ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ పదవీ విరమణ పొందిన అధికారులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోసెస్ తండ్రి,ఆయనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు ప్రసంగించగా,వారి మాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఏఓ పి.శ్రీనివాసులు,డీసీఆర్బీ సీఐ ఏ.ఆదినారాయణ రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ కుమార్ రెడ్డి,సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసులు,ఆర్ఎస్ఐ ఎం.చంద్రశేఖర్ ఇతర అధికారులు,సిబ్బంది మరియు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా అమలు చేస్తున్నాం

## - అన్నమయ్య కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి- ఈసీఐ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**



జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ – ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం పురోగతిపై మంగళవారం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన రాష్ట్రంలోని జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలు, పురోగతి, క్షేత్రస్థాయి చర్యలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవతో కలిసి జిల్లా ఎన్నికల అధికారు(డీఈఓ)లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి,ఆర్డీఓలు ఏ.శ్రీనివాస్,నారాయణ రెడ్డి,ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు,క్షేత్రస్థాయి పురోగతి,నమోదు మరియు పరిశీలన కార్యక్రమాలపై జిల్లా వారీగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం,పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి స్థాయిలో పరిశీలన,అర్హులైన ప్రతి ఒక్కరి పేర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని,ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో 12,32,439 మంది ఓటర్లు ఉన్నారని,ఇప్పటి వరకు 12,00,996 మంది ఓటర్లకు 97.38 శాతం మేర ఎలక్షన్ ఫార్మ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మ్యాపింగ్,డిజిటలైజేషన్ ప్రక్రియలను వేగవంతం చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా,పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ,ఫారంల పంపిణీ,మ్యాపింగ్,డిజిటలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ వివరించారు. ఈ వీసీలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# వీఆర్వో ధనమ్మకు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

## ప్రజాసేవే ఆమె జీవిత లక్ష్యం -- తాసిల్దార్ మురళీకృష్ణ

## ఉద్యోగానికి పదవీ విరమణే గాని సేవకు కాదు -- ఎంపీపీ బాబుల్‌రెడ్డి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**



ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది సహజ ప్రక్రియ అయినప్పటికీ, ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పుల్లంపేట మండల రెవెన్యూ శాఖలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో)గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పాములూరు ధనమ్మకు మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మురళీకృష్ణ మాట్లాడుతూ, ధనమ్మ అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉద్యోగిగా మాత్రమే కాకుండా ప్రజలతో ఆప్యాయంగా మెలుగుతూ, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి ప్రతి అధికారితో పాటు ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ధనమ్మ భర్త పాములూరు అరుణ్‌కుమార్ గతంలో పెనగలూరు మండలం చక్రంపేట కరణంగా విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం ధనమ్మ రెవెన్యూ శాఖలో వీఆర్వోగా బాధ్యతలు చేపట్టి పెనగలూరు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు, పుల్లంపేట తదితర మండలాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముద్దా బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ, ధనమ్మ కుటుంబానికి సమాజంలో మంచి పేరు, గౌరవం ఉందన్నారు. వారి కుటుంబం గతంలో పేదల సంక్షేమం కోసం విశేష సేవలు అందించిందని, ప్రజల పట్ల అంకితభావంతో వ్యవహరించిందని కొనియాడారు. 1000 ఎకరాలకు పైగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వానికి అందజేసిన కుటుంబమని పుల్లంపేటలో పనిచేసిన కాలంలో ధనమ్మ ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా తన విధులను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఉద్యోగానికి మాత్రమే పదవీ విరమణ ఉంటుందని, సేవాభావానికి పదవీ విరమణ ఉండదని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా సామాజిక సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న లక్ష్మి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్వత్ నారాయణ, వీఆర్వోలు శ్రీనివాసులు, రాధమ్మ, నరసింహులు మణికంఠ. సుబ్బరాయుడు. రాఘవ వీఆర్ఏలు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సహోద్యోగులు పాల్గొని ధనమ్మను ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్పూరి సుధాకర్ నాయుడు సంపూర్ణ ఆరోగ్యం పొందాలి

## - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆకాంక్ష

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తెలుగుదేశం పార్టీ మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త,సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టీడీపీ సీనియర్ నాయకులు సీడ్స్ మల్లికార్జున నాయుడులు సుధాకర్ నాయుడు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఇందులో భాగంగా వారు సుధాకర్ నాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి సుధాకర్ నాయుడు చేసిన విశేష సేవలందిస్తున్నారని,తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబుల వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అదే విధంగా కార్యకర్తల సంక్షేమానికి ఆయన తన వంతు సహాయ,సహకారాలు అందిస్తున్నా రన్నారు. ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవకు పున రంకితం కావాలని ఆకాంక్షించారు.పార్టీ ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసానిచ్చారు.ఈ పరామర్శలో పలువురు స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# దమ్ముంటే చమర్తి పై ఆరోపణలు నిరూపించండి

**రాజంపేట,మేజర్ న్యూస్:**



రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ను విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని,ఎవరి అవినీతి ఎంతో ప్రజల మధ్య చర్చకు సిద్ధమా అని టీడీపీ దళిత నాయకులు వైసీపీ కి సవాల్ విసిరారు.మంగళవారం వారు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నిన్నటి రోజున రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చేసిన కబ్జాలని కప్పిపుచ్చేలా, మా దళితుడైన గొంటు మణి అలియాస్ సుభాష్ ప్రెస్ మీట్ లో మాట్లాడాడనీ,ఆ విషయంపై మేము బహిరంగ చర్చకి సిద్ధం మీరు సిద్ధమా అని, మీ అక్రమాలు డైవర్ట్ చేయడానికి ,నువ్వు మీ నాయకుడు అమర్నాథరెడ్డి,ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు పేరు మరియు కావటూరు సుబ్రహ్మణ్యం పేరుని విమర్శించడానికి కారణమేంటి అని, మీ అక్రమాలని ఇన్చార్జ్ బయట పెట్టడం వల్ల కోపం తో అక్రమ ఆక్రమణలన్నీ ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటుందన్న భయమా అని ప్రశ్నించారు. గొంటు మణి నువ్వు కావటూరు సుబ్రహ్మణ్యం ఇంట్లో పనిచేసి అతని చేలో వ్యవసాయకూలిగా పనిచేసి బతికావు అది మర్చిపోవద్దనీ,నువ్వు మీ తండ్రి ఎన్నోసార్లు కౌటూరి సుబ్రహ్మణ్యం నాయుడు ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం పొందారనీ,నువ్వు నమ్మించి మోసం చేసి మనిషిని చంపితే కూడా నీకు క్షమాభిక్షతో నీకు ప్రాణ దీక్ష పెట్టారు ఆ ప్రాంతం వాళ్ళు అది మరిచి పోయావా అని తెలిపారు. ఖైదీలను, దొంగలను పోషించడం, వారి దగ్గర ఈ విధంగా ఇతరులపై నిందలు వేయడం నీ నాయకుడు అమర్నాథ్ రెడ్డికి పునికిన పుట్టిన బుద్ది అని గమనించు కోమని, అమర్నాథ్ రెడ్డి ఆవులు మేప డానికి 50 ఎకరాలకి కంచ వేసాను, నా అక్రమ ఆక్రమణ కాదు అని చెబితే ప్రజలు వినడానికి ఏమన్నా అమా యకులా, ప్రజలు అన్ని గమనిస్తున్నారు మీకు తగిన బుద్ధి దగ్గర్లో చెబుతారన్నారు.గొంటు మణి అక్రమణదారులను వెనకేసుకొస్తూ అన్నం పెట్టిన వారిని నిందించడంమంచిది కాదనీ, నువ్వు నీ స్థాయిని

**చమర్తి ని విమర్శించే అర్హత వైసీపీ కి లేదు,,**

**దొంగే దొంగ అన్నట్లు ఉంది వైసీపీ నాయకుల వ్యవహారం,,,**

**దళితులను అడ్డం పెట్టుకొని దోచుకోవడం వైసిపీ కి వెన్నతో పెట్టిన విద్య,,**

**ఎవరి అవినీతి ఏమిటో ప్రజల మధ్య చర్చకు సిద్ధమా?**

**వైసిపి కి టీడీపీ దళిత నేతలు సవాల్**


మర్చి పోవద్దనీ, మీ నాయకుడు అక్రమాలు మీ తప్పుడు అమ్మకాలు అన్ని వెలుగులోకి వచ్చాయి మీడియా ముందు కేకలు వేస్తే చేసిన తప్పులు పోవు ప్రతి తప్పుకోలేక్క ఉంటుంది జాగ్రత్త అని హెచ్చరించారు. దళితులము అయి ఉండి నిజాయితీ పరులను నిందించడం తగదనీ,దళిత కులానికి అవమానపరిచే విధంగా నీ ప్రవర్తన మా దళితులకే అవమానంగా ఉంది. పద్ధతి మార్చుకో అని హితవు పలికారు. నిన్ను అడ్డు పెట్టుకొని నీ నాయకుడు చేస్తున్న దుష్ప్రచారం నీకు నీ నాయకుడికి ఇద్దరికీ దగ్గరలో తగిన సమాధాన చెపుతుందని జాగర్త అని తెలియ జేశారు.దోపిడి దారులతో ఉండి నీతి సూత్రాలు ఎందుకు నాయనా,దొంగే దొంగ అని అరిస్తే ఎలా మణి ,గొంటు వ ం ని వ్యవహారం కూడా అలాగే ఉందనీ,ఎవరు దళితులను అడ్డం పెట్టుకొని బ్ ా వ ం ం ల ం కాజేశారో ప్రజలందరికీ తెలుసనీ, భూ కబ్జాల గురించి మనీ మాట్లాడడం విడ్డూరంగా ఉందనీ,సత్య హరిచంద్ర కోట్ల విలువైన భవనాలు నీకు ఎలా వచ్చాయో తెలపాలని, ఏమి వ్యాపారం చేసి సంపాదించావో, దళితులను అడ్డం పెట్టుకొని దోచుకోవడం వైసిపి నాయకులకే చెల్లు అని,రాజకీయ లబ్ధి కోసమే నీలాంటి వాళ్ళని వైసిపి అడ్డు పెట్టుకొని వాడుకుంటుందనీ,తొందర ఎందుకు అందరి జాతకాలు బయటపడతాయనీ, ముందు నీ ఆస్తులు, నీ భవనాలు, నీ భూములు నీకు ఎలా వచ్చాయో చెప్పు అని ప్రశ్నించారు. చట్టం ఎవరికి చుట్టం కాదనీ, తప్పు చేయని దళితులకే చట్టం వర్తిస్తుం దనీ, నీలా కులాన్ని అడ్డం పెట్టుకొని దళితులందరికీ మచ్చ తెచ్చే వారికి మాట్లాడే అర్హత లేదనీ,అతి త్వరలోనే అందరి బాగోతం బట్టబయలు కాబోతుందనీ, తమరి విలాసవంత జీవితానికి సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయనీ,దళితులకు నిజంగా అన్యాయం జరిగితే పార్టీతో సంబంధం లేకుండా మేమే కూడా ముందుంటాం అని,అలా కాకుండా వైసిపి కోసం తొత్తులుగా పనిచేస్తూ కోట్లకు పడగలెత్తి ఇతరులపై ఆరోపణలు చేస్తే తప్పు చేసిన ప్రతి ఒక్కరికి చట్టం ఎలా పనిచేస్తుందో తెలియ చెబుతా మన్నారు. రాజంపేట నియోజక వర్గంలో కబ్జాలకు అడ్డ ఏ పార్టీయో ప్రజలందరికీ తెలుసు అని,దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసేది ఏ పార్టీయో అందరికీ తెలుసు అని,నీలాంటి దళితులు స్వార్థ ప్రయోజనాల కోసం మిగిలిన వారిని వాడుకుంటున్నారనీ,గొంటు మని గుర్తుంచుకో గురువింద సమేత గుర్తుందో లేదో అని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు, అది ఏ కులమైనా ఏ మతమైనా ఒక్కటే అని,నీలా సొంత ప్రయోజనాల కోసం దళిత జాతి ఎప్పుడు ఒకరి కింద మోచేతి నీళ్లు తాగదనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మందా శ్రీనివాసులు/ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి శివ.ఎస్సీ సెల్ అధ్యక్షులు జడ శివకుమార్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొమ్మి రామ్మోహన్, కట్టా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన

## - 29వ వార్డు టిడిపి అధ్యక్షులు బోనాసి జాన్ బాబు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ఎస్ఐఆర్‌పై 29వ వార్డు టిడిపి ఐటీడీపీ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మంగళవారం మదనపల్లె పట్టణంలోని 29వ వార్డు గజ్జలకుంట 131వ పోలింగ్ బూత్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బీఎల్ఓతో కలిసి 29వ వార్డు తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు ప్రజలకు ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో దరఖాస్తు ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోనాసి జాన్ బాబు,వార్డు ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరణ ఇచ్చి అవసరమైన సూచనలు చేశారు.అలాగే పట్టణంలోని పలు బూత్‌లను సందర్శించి బీఎల్ఓలతో కలిసి ఓటర్లకు మార్గనిర్దేశం చేస్తూ ఫారాలు సక్రమంగా నింపేందేకు స్పష్టతనిచ్చారు.ప్రతి ఓటరు ఖచ్చితంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని సంబంధిత అధికారులకు పత్రాలను సమర్పించే విదంగా సంపూర్ణ అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు.



# క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా పోల్తి ప్రతాప్‌రావు ఎన్నిక..

**కలకడ (ప్రజాసీమ) :**

సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వైద్య సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా కలకడ మండలానికి చెందిన పోల్తి ప్రతాప్‌రావు నియమితులయ్యారు. మంగళవారం మదనపల్లెలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని సంఘం రాష్ట్ర నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా పోల్తి ప్రతాప్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ తమ పరిధిలోనే వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.అలాగే ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తాను 24 గంటలూ అందుబాటులో ఉంటానని, వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని ప్రతాప్‌రావు తెలిపారు.కలకడ మండలానికి చెందిన ప్రతాప్‌రావు రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలకు ఎంపిక కావడం పట్ల మండలంలోని వైద్యులు, ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు

## - పట్టువస్త్రాలు బహుమతిగా అందజేసిన పి.షణ్ముగం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వారి కుటుంబ శ్రేయోభిలాషి చిత్తూరు కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్,సీనియర్ టిడిపి నాయకులు పి.షణ్ముగం తిరుమలలోని శ్రీ భాగ్య విశ్రాంతి గృహంలో మంత్రి దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దంపతులు ఇరువురికి పట్టువస్త్రాలు బహుమతిగా అందజేశారు.వారి కుటుంబ శ్రేయోభిలాషులు,పార్టీ నాయకులు,అధికారుల నడుమ సంతోషంగా ఆ పుణ్య దంపతులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.అనంతరం వారితోపాటు శ్రీవారి తోమాల సేవలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందడం జరిగింది.ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖ మంత్రిగా కొల్లు రవీంద్ర తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఏపీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు.



# డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణకి కీలక బాధ్యతలు

## - సీనియర్ సిటిజన్స్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం

## - అభినందనలు తెలిపిన సీనియర్ సిటిజన్లు,ప్రముఖులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**



ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఎన్నికలు జూన్ 30 అనగా మంగళవారం ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమలలో రాష్ట్ర ఎన్నికల అధికారి సత్య నారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందు లో భాగంగా అన్నమయ్య జిల్లాకు అధ్యక్షు డైన డాక్టర్ నైనారి ముని గోపాల కృష్ణను ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఈ శుభ సందర్భంలో రాష్ట్రపెద్దలు నారాయణ మూర్తి, పరమేశ్వర్ రెడ్డి, రామచంద్ర రావు,వీరా రావు ,మోతు కూరు వెంకటేశ్వర రావు, ఉమా మహేశ్వర రావు, సాగర్, సీనియర్ సిటిజన్లు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారికి,రాష్ట్ర నాయకులకు తనను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.గతంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించానని,ప్రస్తుతం ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని,సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి,వారి సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# 30 ఏళ్ల విశిష్ట సేవలకు ఘన సత్కారం

## ఆయుష్ శాఖ కాంపౌండర్ పులి రమణయ్యకు ఘన వీడ్కోలు

పీలేరు (ప్రజా సీమ):



గత 30 సంవత్సరాలుగా ఆయుష్ శాఖలో కాంపౌండర్‌గా విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించిన పులి రమణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు మాట్లాడుతూ పులి రమణయ్య తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వహించి ప్రజలతో పాటు సహచరుల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయుష్ శాఖ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.దవీడ్కోలు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం (ప్యా-కూహా) రాష్ట్ర నాయకుడు పులి శ్రీనివాసులు హాజరై పులి రమణయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొని ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఆజ) వైద్యులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హరిప్రియ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం (ప్యా-కూహా) ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఏపీ జి వై ఎస్ ఎస్ నాయకులు ఆదినారాయణ, కొండయ్య మహేష్ తదితరులు , కుటుంబ సభ్యులు, సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. వారు పులి రమణయ్య కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించి, ఆయన పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# వైయస్సార్సీపి ఓటర్లను తొలగించే కుట్ర....

## వైయస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీనివాసులు

పుల్లంపేట (ప్రజా సీమ)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) వల్ల వైయస్సార్ సిపి పార్టీలోని ఎస్సీ, బిసి ముస్లిం, రెడ్లు అర్హత గల ఓటర్లను, తటస్థ అనుకూల ఓటర్లను పథకం ప్రకారం తొలగించే ప్రమాదం ఉందని వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మడగలం శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణాలలో సర్ మందకోడిగా జరుగుతున్నాయి. 2002 సంవత్సరం లొ తమ ఓట్ హక్కు వినియోగించుకొని ప్రస్తుతం ఇతర రాష్ట్రాలలో,ఇతర జిల్లాల్లో నివాసముంటున్న ఉన్న చాలామందికి వారి స్థానికత అడ్రస్ ప్రూఫ్ తదితర గత వివరాలను చెప్పే నాథుడే కరువయ్యారు. అదే సమయంలో జీవించి ఉన్న ఓటరు జాబితాలో పేర్లు లేని వారి పరిస్థితి ఏంటి, ప్రస్తుతం 2026 సం లొ వారి సంతానానికి వారి తల్లిదండ్రుల ధ్రువీకరణ పత్రాలు ఎక్కడి నుంచి తేవాలి అని ఆయన ఆందోళన చెందారు.అలాగే కొత్తగా వివాహం జరిగి ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారికి ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ సమగ్ర ప్రత్యేక నివేదిక ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు కాని వారికి భవిష్యత్తులో భారత పౌరసత్వం, పాస్పోర్ట్ తదితర ధ్రువపత్రాలు కోల్పోయే ప్రమాదం ఉందని అయన వివరించారు.ఈరోజు మంగళవారం పుల్లంపేట మండలంలోని కొమ్మన వారి పల్లె, అనంతంపల్లి ,జానకిపురం, రంగంపల్లి, రెడ్డిపల్లి గ్రామాలలో గల పోలింగ్ బూతులలో జరిగిన సర్ కార్యక్రమంలో మడగలం శ్రీనివాసులు, మండల బూత్ లెవెల్ అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి బిఎల్వోలు, బిఎల్ఏ లు, వైసిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

రాజంపేట (ప్రజా సీమ):

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజంపేట లోని మందపల్లి గ్రామం నందు మంగళవారం ఉచితముగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పరీక్షించి వారికి ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది అదేవిధంగా బిపి షుగర్ పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఉచితముగా పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చలమయ్య, డాక్టర్ కామేశ్వరమ్మ, డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ ముని బాలకృష్ణ, డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ సునీల్, డాక్టర్ సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగినది



# శరవేగంగా సాగుతున్న వి.బి.జి రాంజీ గ్రామీణ హామీ పథకం ప్రారంభోత్సవ సభా ఏర్పాట్లు

-పర్యవేక్షించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రూపానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎస్పి ఎల్ సుబ్బరాయుడు.-

పాల్గొన్న అధికారులు కూటమి నాయకులు.

రైల్వే కోడూరు (ప్రజా సీమ ):

గ్రామీణ హామీ పథకం ప్రారంభోత్సవానికి జూలై 2 గురువారం నిర్వహించనున్న వారి బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రమంత్రిరానున్న దృష్ట్యా బహిరంగ సభ ఏర్పాట్లను ఓబులవారి పల్లె మండలం మంగంపేట నందు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పి ఎల్ సుబ్బరాయుడు ఇతర సంబంధిత అధికారులుఏర్పాట్లకు సంబంధించి కూలంకషంగా చర్చించుకున్నారు. వేలాదిగా తెలుగు తమ్ముళ్లు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి నియోజకవర్గస్థాయి అధికారులు నాయకులు తరలివస్తుండడంతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర మరియు కూటమి నాయకులు, తెలుగు మహిళలు పర్యవేక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు





# జాతీయస్థాయి సీఏటీసీ-3లో మిట్స్ ఎన్‌సీసీ క్యాడెట్స్ అద్వితీయ ప్రతిభ

- వివిధ విభాగాల్లో మొత్తం ఏడు పతకాలు కైవసం
- అభినందించిన ఛాన్సలర్ డా.ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన 15 మంది ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాడెట్లు జాతీయ స్థాయిలో నిర్వహించిన కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సీఏటీసీ–శ్రీశ్రీశ్రీ)లో విశేష ప్రతిభ కనబరిచారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం,మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా లోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ)లో నిర్వహించిన జాతీయస్థాయి ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ అటాచ్‌మెంట్ శిక్షణా శిబిరంలో 0.22 రైఫిల్ ఫైరింగ్,స్కిట్ ప్రదర్శన, డ్రిల్,ఏరోమోడలింగ్ డిజైన్,పారాచూట్ శిక్షణ,డ్రోన్ పైలటింగ్ వంటి వివిధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు.దేశంలోని పలు ప్రాంతాల నుంచి పాల్గొన్న క్యాడెట్లతో పోటీపడుతూ శారీరక శిక్షణతోపాటు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, వాదోపవాదం వంటి మేధోపరమైన పోటీల్లో మిట్స్ క్యాడెట్లు తమ ప్రతిభను చాటుతూ మొత్తం ఏడు పతకాలు సాధించారని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం,సమస్యలను సమర్థంగా పరిష్కరించే నైపుణ్యం, సమయపాలన మరియు బాధ్యతాయుతమైన వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతాయన్నారు.శిక్షణా శిబిరంలో గ్రూప్ కెప్టెన్ ఆర్.జె.ఆత్రే,కమాండింగ్ ఆఫీసర్,11(ఎ) ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ,తిరుపతి ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ శిక్షణలో ప్రతిభ చూపిన క్యాడెట్లను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,ఎన్.సి.సి ఎయిర్ వింగ్ కేర్ టేకింగ్ ఆఫీసర్ చరణ్ కూచి మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.






# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తులసి రామకృష్ణ సేవలు అమోఘం

- కొనియాడిన విశ్వబ్రాహ్మణులు,పురప్రముఖులు

మదనపల్లె (ప్రజా సీమ) :

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మదనపల్లె పట్టణానికి చెందిన పచ్చిపాల తులసి రామకృష్ణ సేవలు అమోఘమని విశ్వబ్రాహ్మణులు,పుర ప్రముఖులు ప్రశంసించారు. మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి వారిరువురికి శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీరు దశాబ్దాలుగా సేవలు అందిస్తు న్నారని, అదేవిధంగా విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించి టిడిపి అధిష్టానం రాష్ట్ర పదవులు కేటాయించడం శుభసూచక మన్నారు. భగవంతుడి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో జీవించాలని, భవి ష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం తులసి మాట్లాడుతూ తమపై విశ్వబ్రాహ్మణులు, టిడిపి నాయకులు చూపుతున్న ఆదరాభి మానాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని,ప్రజా సేవకు పునరంకితమవుతామని, విశ్వబ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామని స్పష్టం చేశారు.



# శేషం రాజు సేవలు మరువలేనివి

## ఆర్ ఐ రాఘవ శేషం రాజు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట పట్టణం లో జి కే ఎస్ ఆర్ కళ్యాణమండపం నందు జరిగిన రాజంపేట మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాఘవ శేషం రాజు పదవి విరమణ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు రాఘవ శేషం రాజు గారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వీసులో సుధీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించి పదవీ విరమణ చేస్తున్న శేషం రాజు శేష జీవితం ఆయుర్ ఆరోగ్యాలతో ప్రశాంతంగా సాగాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నం

- అధికారపార్టీ నాయకులమని దౌర్జన్యం
- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితులు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె మండలం కొండామర్రిపల్లె పంచాయతీ ఇసుకనూతిపల్లె సమీపంలో 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేసి స్వాధీనానుభవంలో ఉంచుకుని, ఇల్లు నిర్మించుకుంటే అధికారపార్టీ నాయకులమని బెదిరింపులకు గురిచేస్తూ ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధితుడు ఎం.రామకృష్ణ కథనం మేరకు బసినికొండ గ్రామం ఇసుకనూతిపల్లె సర్కారు కుష్కి సర్వేనెం.95/2 పైకి వేయబడిన ప్లాట్లుల్లో ప్లాటునెం.7లోని బిడువు జాగాను ఫిబ్రవరి 23,2011లో దండి వెంకటశివ నుంచి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.అప్పటి నుంచి భూమిని తమ అనుభవంలో ఉంచుకోవడంతో పాటు ఇల్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. అయితే ఇటీవల ఓ టీడీపీ నేత,మరికొందరు వ్యక్తులు జాగా తమదని దౌర్జన్యానికి దిగుతూ ఖాళీ చేయాల్సిందిగా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.తాము కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్న భూమి అని ఆధారాలు చూపితే,వినకపోగా,ఇంట్లో ఆడవాళ్లు ఒంటరిగా ఉన్న సమయంలో మనుషులను పంపి గొడవలకు దిగుతున్నా రన్నారు. తక్షణమే ఇల్లు ఖాళీచేసి వెళ్లకపోతే,అగ్గిపెట్టి కాల్చేస్తామని,చంపేస్తామని బెదిరిస్తున్నా రన్నారు. దీంతో తాము బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని,అయినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఎస్పీ కార్యాలయంలో అర్జీ సమర్పించామన్నారు.తమను బెదిరింపులకు గురిచేస్తున్న వ్యక్తులను పిలిపించి,విచారించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.



# కడప అర్బన్ సీడీపీఓ శోభారాణికి ఘన వీడ్కోలు

సిద్ధవటం(ప్రజా సీమ)

మహిళా, శిశు సంక్షేమ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన కడప అర్బన్ సీడీపీఓ శోభారాణి మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో అధికారులు, సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. శోభారాణి తన ఉద్యోగ జీవితంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి విశేష కృషి చేశారని పలువురు అధికారులు కొనియాడారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆమె సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగా మాట్లాడిన శోభారాణి, ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించగలిగానని అన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది శోభారాణిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి, ఆమెకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి!

- హామీలకే పరిమితమైన కూటమి ప్రభుత్వం!
- కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి వేయి కోట్ల కేటాయించాలి
- సిపిఎం డిమాండ్

ప్రజా సీమ ప్రతినిధి - రైల్వే కోడూరు

తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్ర ముఖ్యమంత్రినీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేశారు. మంగళవారం, సిపిఎం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ..కోడూరు వెంకటగిరి రోడ్డు పూర్తి చేస్తామని కోడూరు మైసూరు వారి పల్లి గ్రామ సభలో ఏడాది అన్నారు. క్రితం డిప్యూటీ సీఎం ప్రకటించి కనీసం అమలు చేయలేదన్నారు. పండ్లకు ప్రసిద్ధి చెందిన అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ ప్రభుత్వ ఆధ్వర్యంలో తెరిపించాలని మామిడికాయ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని కోడూరు రైల్వే అండర్ బ్రిడ్జి, రెడ్డివారి పల్లి బ్రిడ్జి, గత ఐదు సంవత్సరాలుగా..పనుల్లో నత్తనడక నడుస్తున్నాయని ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు. మంగంపేట బెరైటీస్, పరిరక్షించాలని అవినీతి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలని 60 లక్షలు బల్క్ టెండర్స్ రద్దు చేయాలని నేరుగా బెరైటీస్, రాయి రద్దు చేసి పౌడర్ కు మాత్రమే అనుమతించి మూసివేసిన మిల్లులకు బెరైటీస్ మిల్లులను తెరిపించాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష పరోక్షంగా 20,000 మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. మైనింగ్ అభివృద్ధి కోసం, ఇల్లు భూములు ఇచ్చిన పునరావాస, బాధితులకు నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. వారికి న్యాయం చేయాలన్నారు. ఏపీఎండిసిలో 600 మంది ఔట్సోర్స్, ట్రైన్ ఈ కార్మికులను రెగ్యులర్ చేస్తున్నట్లు, మంగంపేట వేదికనుండి ప్రకటించాలన్నారు. మంత్రి, మండేపల్లి.రాంప్రసాద్ రెడ్డి, కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. మంగంపేటలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని యువత గల్ఫ్ కంట్రీ వలసల నివారణ కోసం రైల్వే కోడూరులో 20 వేల మంది యువతకు ఉపాధి కల్పించే భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టు గాలికి వదిలేసారున్నారు. నిధులు కేటాయించి ప్రారంభించాలన్నారు. సోమశిల బ్యాక్ వాటర్ తెప్పించి పెనగలూరు చిట్వేలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఓబులవారిపల్లె బండి రేవు కోన ఇందిరా సాగర్ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలన్నారు. కోడూరులో




టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటు చేయాలన్నారు. బస్సు డిపో గ్యారేజీ ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా వలస కార్మికుల నివారణ కోసం 2005లో యుపీఎ2 ప్రభుత్వంలో ఆత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేరు మార్చి నిధులు తగ్గించి, రాష్ట్ర వాటా 40% పెంచి ఈ చట్టాన్ని పథకంగా మార్చి నీరుగారిచేందుకు కుట్ర చేస్తుందని అందులో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దుర్మార్గమన్నారు. మంగంపేటలో ఉపాధి హామీ, పథకం ప్రారంభోత్సవం కాదని రద్దు చేసే కార్యక్రమమని విమర్శించారు. కూలీలకు కూలి సక్రంగా కూలి రావడం లేదన్నారు. వేసవిలో ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. 600 కూలీ, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెనగలూరు వేలక చర్ల గ్రామ ఉపాధి కూలీలు ట్రాక్టర్ బోల్తాలో ఇద్దరు కార్మికులు, 50 మంది కాళ్లు చేతులు విరిగి అనాధ లాగా ఉంటే ప్రభుత్వం ఒక్కరికి కూడా ఒక్క రూపాయి నష్టపరిహారం చెల్లించలేదని ఇదే తెలుగుదేశం ఓటమి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీలపై ప్రేమ శ్రద్ధ అని విమర్శించారు. వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. కోడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, ఓబిలి. పెంచలయ్య, పి.జాన్ ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు...

# ఐపిసి ఓబిసి జాతీయ కార్యదర్శి గా వీర భాస్కర్

మదనపల్లె ప్రజా సీమ:



ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత, ఓ బి సి జాతీయ కార్యదర్శి గా ఓర్సు వీర భాస్కర్ ని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత, ఓ బి సి జాతీయ కార్యదర్శి ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ స్థానిక సంస్థల్లో 35 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఓబీసీ సెమినార్ ను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చట్టసభల్లో కూడా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఓబీసీ వర్గాల నుంచి దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతుందని, ప్రధాని మోదీ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీలో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సీఎం చంద్రబాబు కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరిలో ఏపీ, రాష్ట్రంలోని వేర్వేరుగా చట్టసభల్లో రిజర్వేషన్లు తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వీరవర్మది నిజమైన వసుదైవక కుటుంబం

## లౌకికవాదాన్ని కుటుంబంలో ఆచరించిన వ్యక్తి

## సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజా సీమ : తిరుపతి.

అవనిగడ్డ వీర వర్మ కుటుంబం నిజమైన వసుదేవుక కుటుంబం అని, కుల మతాలకు అతీతంగా లవ్ కు వాదాన్ని ప్రోత్సహించిన వ్యక్తి అవనిగడ్డ వీరవర్మ అని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు. అవనిగడ్డ వీర వర్మ 84వ జయంతి సందర్భంగా తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో నేటి తరం ఎదుర్కొంటున్న సవాల్ అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందరపు మురళి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ వీర వర్మ చిన్నతనం నుంచే పోరాట పటిమ కలిగిన వ్యక్తి అన్నారు. పోస్టల్ ఉద్యోగ సంఘంలో ఉన్నప్పుడే ఉద్యమాల్లో పని చేశారని తెలిపారు. ఆయన కుటుంబంలో కులం, మతం భేదాలు లేవని, కట్న కానుకల సమస్యలే లేవని, అవనిగడ్డ కుటుంబాన్ని చూస్తే, నిజమైన భారతదేశాన్ని చూసినట్టు ఉంటుందని వర్మది వసుదైవిక కుటుంబం అని పేర్కొన్నారు. తనకు తెలిసిన మంచిని నలుగురికి చెప్పే తపన ఉన్న వ్యక్తి వీర వర్మాన్ని తెలిపారు. ప్రస్తుతం శ్రమ చేసే వారికి విలువ లేదని దోచుకునే వారిదే కాలమని ఎద్దేవా చేశారు. నేటి పాలకులు జాతీయ సంపదను దోచేస్తూ, లేబర్ కోట్ల పేరుతో కార్మికుల జీవితాలను కాలరాస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సమయంలో ఐక్య ఉద్యమాల అవసరం అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం ఫిబ్రవరి 8న ప్రారంభమైందని, ఇంకా కొనసాగుతుందన్నారు. ఆ యుద్ధ ప్రభావం భారతదేశంలో అధికంగా ఉందని, క్రూడ్ ఆయిల్, గ్యాస్, నూనె ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధానికి ముందు పేప ధర 70 డాలర్లు ఉంటే, యుద్ధం సమయంలో 120 డాలర్లు ఉండేదని, ప్రస్తుతం 70 డాలర్లకు తగ్గిందని, అయినా దేశంలో ధరలు మాత్రం తగ్గలేదన్నారు. దేశంలో ప్రజలపై భారాలు పెరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని ప్రధాని మోడీ కనీసం ప్రకటన కూడా చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత పాలకులు అమెరికాకు సహాయం చేయడానికి దేశానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజలందరూ ఇబ్బందుల్లో ఉన్న ఆదానే అంబానీ ఆదాయాల మాత్రం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు అన్ని కూడా కార్పొరేట్ శక్తులకు ఆదాయంగా మార్చేస్తున్నారని గజమెత్తారు. ఇప్పుడు అమెరికాతో భారత్ కొత్త ఒప్పందం చేసుకుంటుందని, దీనివల్ల విదేశాల నుంచి వచ్చే మొక్కజొన్న సోయాబీన్స్ కోళ్ల పరిశ్రమలు డైరీ ఉత్పత్తులకు ట్యాక్స్ భారీగా తగ్గిస్తున్నారని. దీనివల్ల దేశంలో రైతులు, ఉత్పత్తిదారులు దివాలా తీస్తారని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం లౌకికవాదానికి తూర్పు పొడుస్తోందని, రాష్ట్రంలో టిడిపి జనసేన సైతం హిందూ ధర్మాన్ని సంరక్షిస్తామని, ఆర్ఎస్ఎస్ భావాలను భుజాన వేసుకుంటుందని ధ్వజమెత్తారు. ఒకే దేశం ఒకే మతం ఒకే ఆహారం ఆఖరికి ఒకే బట్ట అనే విధంగా పాలకులు వ్యవహరించడం దారుణం అన్నారు. రాజ్యాంగ విలువలను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలు సైతం ప్రైవేటు






వారికి అప్పనంగా అప్పగించేస్తూ, దేశ ప్రజలకు కనీసం ఉపాధి భరోసా కూడా లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయాలను సైతం విచిత్రంగా ఉన్నాయని అధికారంలో ఉన్న టిడిపి, జనసేనలు మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ సైతం మోడీ వెంటే ఉన్నారని విమర్శించారు. తాజాగా దేశంలో సన్ పేరుతో ఓట్లు మాయం చేసే తంతు జరుగుతుందన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులపై ఉందని తెలిపారు. అంతకుముందు వీర వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఏర్పాటు చేసిన గేయాలపన సభకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రహ్మణ్యం, ఆర్ పి ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు అంజయ్య, ఐఎన్టియుసి నాయకులు రత్నకుమార్, అవనిగడ్డ వీరవర్మ సతీమణి, కుమార్తెలు కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగింత

- సురక్షితంగా అప్పగించిన చంద్రగిరి పోలీసులు.
- సమయస్ఫూర్తితో స్పందించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అభినందనలు.
- తిరుమల పర్యటనలో కుటుంబ సభ్యుల నుంచి తప్పిపోయిన తెలంగాణకు చెందిన వృద్ధురాలు

ప్రజా సీమ : చంద్రగిరి.

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన పంజా లక్ష్మవ్వ (68) అలిపిరి వద్ద కుటుంబ సభ్యుల నుంచి తప్పిపోవడంతో, సమాచారం అందుకున్న చంద్రగిరి పోలీసులు వెంటనే స్పందించి ఆమెను సురక్షితంగా తమ సంరక్షణలోకి తీసుకున్నారు. వృద్ధురాలు తెలిపిన వివరాల ఆధారంగా కుటుంబ సభ్యులను గుర్తించి, అవసరమైన ధృవీకరణ అనంతరం ఆమెను క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ కుటుంబ సభ్యురాలిని సురక్షితంగా చేర్చిన చంద్రగిరి పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వంతో సేవలందించిన చంద్రగిరి పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ, ప్రజలకు ఇదే సేవా దృక్పథంతో అండగా నిలవాలని సూచించారు.



# కారును వేగంగా ఢీకొన్న కంటెయినర్

## అదే వేగంతో ముందున్న ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

## రెండు వాహనాల మధ్య నుజ్జునుజ్జు అయిన కారు

## చిన్నారి సహా ఇద్దరు మృతి



విజయవాడ,జూన్30ప్రజా సీమ :

కృష్ణా జిల్లాలోని బీబీగూడెం వద్ద ఉన్న పశ్చిమ బైపాస్ రోడ్డులో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన కంటైనర్.. కారును వెనక నుంచి ఢీకొట్టడంతో.. ముందున్న ట్యాంకర్‌ను ఆ కారు బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్, ట్యాంకర్ మధ్యలో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నాలుగేళ్ల చిన్నారి చనిపోవడం తీవ్రంగా కలిచివేసింది. ఇదే ప్రమాదంలో ఎదురుగా వెళ్తున్న బైక్‌ను కూడా ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కూడా దుర్మరణం చెందాడు. ప్రమాదం జరిగిన తీరు చూసి స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కంటైనర్, ట్యాంకర్‌కు మధ్యలో కారు నామరూపాలు లేకుండాపోయింది. మృతదేహాలు కారు లోపలే ఇరుక్కుపోయిన పరిస్థితి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పొక్లెయినర్ సాయంతో కారును బయటకు తీసి.. అందులో నుంచి మృతదేహాలను వెలికితీశారు. ఈ ప్రమాదంపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కంటైనర్ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

ప్రజా సీమ

# గజవాహనంపై భక్తులను కటాక్షించిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

## అడుగడుగునా కర్పూరహారతులతో స్వామివారికి ఘన స్వాగతం



**ప్రజా సీమ : ఆప్లాయగుంట.**

అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు గజవాహనంపై దివ్యంగా విహరించి భక్తులకు అభయహస్తంతో అనుగ్రహించారు.వాహనసేవ మార్గమంతా భక్తులు గోవింద నామస్మరణతో అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3.00 నుండి 4.00 గంటల వరకు పుణ్యాహవాచనం, వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు.జూలై 1, బుధవారం ఉదయం 8.00 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహనసేవలో టీటీడీ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మూడు రోజుల జిల్లా పర్యటనక పకడ్బందీగా ఏర్పాట్లు





**అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎస్పీ సుబ్బరాయుడు**

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జూలై 1 నుంచి 3వ తేదీ వరకు తిరుపతి జిల్లా పర్యటనతో పాటు పలువురు వీవీఐపీల పర్యటనలు ఉండనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో లోటు పాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగరపాలకు సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, డిఆర్ఓ నరసింహులు, అడిషనల్ ఎస్పీలతో కలిసి ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 నుంచి 3వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు వీవీఐపి లు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలో రెండు రోజుల పాటు బస చేయనున్నందున భద్రత, ప్రోటోకాల్, వసతి, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, తాగునీరు, అగ్నిమాపక, ఆహార భద్రత తదితర అంశాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హీరో మోటోకార్ప్ శ్రీ సిటీ, రైల్వే కోడూరు, తాజ్ హోటల్, కలెక్టరేట్ తదితర ప్రధాన కార్యక్రమ ప్రాంతాల్లో విధులు కేటాయించిన సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనతో పాటు జిల్లాకు విచ్చేస్తున్న ఇతర వీవీఐపీల కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వీవీఐపీ పర్యటనల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరానికి మించి వాహనాలను నిలిపివేయకుండా రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. వివిఐపి లు జిల్లా పర్యటనకు విచ్చేయునప్పుడు పాటించవలసిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ని యధావిధిగా పాటించాలన్నారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి కార్యక్రమ వేదికలు, బస చేయు ప్రాంతాల వరకు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, యాక్సెస్ కంట్రోల్, కాన్వాయ్ నిర్వహణ, నైట్ హాల్ట్ భద్రత, బాంబ్ డిటెక్షన్ తనిఖీలు, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ స్టాండ్ బై, వాహనాల సమీకరణ, తదితర అంశాల్లో నిర్ణీత ప్రోటోకాల్ మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రోటోకాల్, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, రవాణా, ఆహార భద్రత, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్మిన చౌహాన్ - ఎపిని పొగుడుతూ..తెలంగాణపై అక్కసు

**న్యూఢిల్లీ,జూన్30ప్రజా సీమ :**

తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఓ రకంగా విషం కక్కారు. ఇటీవల కేంద్ర మంత్రులు అడపాదడపా విషం కక్కుతూనే ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి మన రాష్ట్రానికే చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులకు పెద్దగా పట్టింపు లేదు. ఏదైనా పని కావాలని పట్టుబట్టి చేయించడం లేదు. ఈ క్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖళ మంత్రుల సమావేశంలో శివరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు. అంతేగాకుండా ఆంధ్రా మత్రాం భేషుగ్గా పనిచేస్తోందని స్తుతించారు. చంద్రబాబు దయాదాక్షిణ్యాలతో మోడీ సర్కార్ నడుస్తోంది. అందుకే ఈ మధ్య బాబును పొగడం కేంద్రమంత్రులు బాగా అలవాటు చేసుకున్నారు. పనులు గట్టెక్కించుకునే క్రమంలో చంద్రబాబు కూడా మోడీని ఆకాశానికి ఎత్తుతున్నారు. కానీ మధ్యలో తెలంగాణలో తెగడాల్సిన పనిలేదు. కానీ ఇప్పుడు జరుగుతున్నది అదే. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ఇందులో తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని పేర్కొన్నారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ సర్వే త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి మంత్రితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అలాగే గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది కావాలని ఆయన ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. జులై 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్రామీణ యోజన అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిధుల వాటా సమయానికి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కోరారు. పనిలో పనిగా గ్రామీణాభి వృద్ధి పథకాల అమలులో ముందంజలో ఉందంటూ ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు కురిపించారు. వీబీజీఆర్ఎంఏజీఐ నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ఉందన్నారు. జులై 2వ తేదీన తిరుపతిలో వీబీజీఆర్ఎంఏజీఐ ప్రారంభిస్తామని ప్రకటించారు. జాతీయ ప్రారంభోత్సవానికి ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాణ్యతలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీకి స్థానం దక్కిందని మంత్రి శివరాజ్‌సింగ్ వివరించారు. ఇదంతా కేవలం కావాలని చేస్తున్న ప్రకటనగానే చూడాలి. తెలంగాణపై విషం కక్కేందుకు ఎలాంటి అవకాశాన్ని కూడా కేంద్రం వదులుకోవడం లేదు. ఇక్కడ కాంగ్రెస్ అధికారంలో ఉన్నది పక్కన పెడితే కనీసం అభివృద్ధికి కేంద్రం తోడ్పాటు ఇవ్వడం లేదు. అభివృద్ధి ఆగిపోతే అది ప్రజలకే నష్టం అన్న జ్ఞానం ఇక్కడ ఉన్న ఇద్దరు మంత్రులకు కలగడం లేదు. బాబును పొగడడం కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఇదే నిదర్శనం.

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ సేవలందించిన 10 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పదవీ విరమణ

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం.**

**పదవీ విరమణ పొందిన వారికి జ్ఞాపికలు అందజేసి అభినందించిన తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ.**

**పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడిన అదనపు ఎస్పీ.**

**పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఆకాంక్ష.**

**ప్రజా సీమ ప్రతినిధి - తిరుపతి**

తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో సుదీర్ఘకాలంగా నిబద్ధతతో సేవలందించిన 10 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులకు సిబ్బందికి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో క్రమశిక్షణతో అందించిన సేవలను కొనియాడుతూ..వారి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని సమాజానికి సేవ చేయాలనే తపన జీవితాంతం కొనసాగాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో ఆనందమయ జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు.

**పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది వివరాలు:**

1. ఎస్ఐ పి. శ్రీకుమార్ రెడ్డి – తాడ పోలీస్ స్టేషన్, 2. ఎస్ఐ షేక్ మస్తాన్ సాహెబ్ – చిల్లకూరు పోలీస్ స్టేషన్, 3. ఏఎస్ఐ ఎస్. మునిరత్నం – తిరుమల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, 4. ఏఎస్ఐ పి.వెంకటేశులు – ఎస్వీయూ పోలీస్ స్టేషన్, తిరుపతి, 5. ఏఎస్ఐ షేక్ జిలానీ పీరా – రేణిగుంట యూపీఎస్, 6. డబ్ల్యూఏఎస్ఐ పి. అన్నపూర్ణ – వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్, 7. డబ్ల్యూఏఎస్ఐ ఎం. గిరిజాకుమారి – కోట పోలీస్ స్టేషన్, 8. ఏఎస్ఐ ఎం.వి. రామయ్య – ఓజిలి పోలీస్ స్టేషన్, 9. హెడ్ కానిస్టేబుల్ ఎస్. మురళి నాయుడు – ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్, 10. హెడ్ కానిస్టేబుల్ కె. సోమసుందర్ – ఎస్వీయూ పోలీస్ స్టేషన్ (అటాచ్‌మెంట్: తిరుమల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్). ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయం ఏవో కే.సురేష్ బాబు అసోసియేషన్ ప్రెసిడెంట్ సోము, శంకర్ రెడ్డి, శేఖర్, పదవీవిరమణ పొందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...





# మామిడిరైతులు ఆందోళన చెందవద్దు

## ఈయేడు కూడా కేజీకి రై.4 చెల్లిస్తున్నాం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ

**అమరావతి,జూన్ 30ప్రజా సీమ :**

మామిడి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. వారికి అండగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఏడాది కూడా కూటమి ప్రభుత్వం రైతులకు కేజీకి రూ.4 చెల్లించి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా కేజీకి రూ.4 ముందస్తు చెల్లించి మామిడి కొనుగోళ్లు కొనసాగిస్తున్నామని తెలిపారు. పంట దిగుబడి అధికంగా రావడంతో తాత్కాలికంగా కొనుగోళ్లపై ఒత్తిడి ఏర్పడిందని చెప్పారు. గత ఏడాది మామిడి రైతులకు సుమారు రూ.190 కోట్లు చెల్లించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కొనుగోళ్లలో జాప్యం జరిగితే సంబంధిత ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన వైసీపీ సానుభూతి కంపెనీలు కొనుగోళ్లలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించమన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రైతులను వైసీపీ.. రాజకీయాలకు వాడుకోవడం మానుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# అజయ్ దేవగణ్ చౌహాన్ సినిమా టీజర్ విడుదల

## చిత్రంలో సంభాషణలపై క్షత్రియుల అభ్యంతరం



బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న 'చౌహాన్' సినిమా టీజర్ విడుదలైన కొన్ని రోజుల్లోనే తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ చిత్ర టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ పలికిన 'పఠానులకు చెప్పండి, చౌహాన్ వస్తున్నాడు' అనే వివాదాస్పద డైలాగ్ సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్ని రేపుతోంది. కాశ్మీర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పెల్లెట్ గన్‌ల వాడకంపై ఉన్న సంభాషణలు, మతపరమైన అంశాలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ వంటి పలువురు ప్రముఖులు సైతం ఇప్పటికే విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజాగా క్షత్రియ పరిషత్ ఈ చిత్రంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేయడం సినిమా పరిశ్రమలో మరియు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనంగా మారింది. క్షత్రియ పరిషత్ తమ ప్రకటనలో ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రస్తుత సమాజంలో స్వార్థపూరిత రాజకీయ లబ్ధి కోసం, ఓట్ల వేట కోసం చౌహాన్ వంశం పేరును మరియు రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాలకు లేదా బాధ్యతారహితమైన మీడియా సంచలనాలకు వాడుకునే రాజకీయ వస్తువు కాదని వారు స్పష్టం చేశారు. చిత్ర నిర్మాతలు కేవలం వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌పుత్ వారసత్వాన్ని వివాదాలకు ఎరగా వేయకూడదని డిమాండ్ చేశారు. అయితే ఈ మొత్తం వివాదంపై మరియు క్షత్రియ పరిషత్ లేఖపై చౌహాన్ చిత్ర యూనిట్ కానీ, హీరో అజయ్ దేవ్‌గణ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.

# అల్లరి నరేశ్..మళ్లీ కామెడీ ట్రాక్

## కొత్త మూవీ రంభ ఊర్వశి మేనక ఫస్ట్ లుక్ విడుదల



కామెడీ కింగ్ అల్లరి నరేష్ మంగళవారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది.

# ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో.. సుబ్రమణ్యస్వామిపై నాగవంశీ వ్యాఖ్యలపై దుమారం

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ప్రకటించిన సరికొత్త మైథలాజికల్ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో ఒక పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుబ్రహ్మణ్య స్వామి నేపథ్యంతో రాబోతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ భారీ అంచనాలను పెంచినప్పటికీ, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక క్యాప్షన్ తమిళ నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మురుగన్‌ను ఉద్దేశించి ఆయన ఉత్తరాదిన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు అని పోస్ట్ చేయడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. తమిళ సంస్కృతి, ప్రాచీన సంగం సాహిత్యం ప్రకారం మురుగన్‌ను తమిళుల దేవుడు అని పిలుస్తారు కాబట్టి, ఆయనను ఉత్తరాదిన జన్మించాడని అనడంపై తమిళ సినీ ప్రియులు తీవ్రంగా మండిపడుతున్నారు. అంతేకాకుండా, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తమిళానికి బదులు సంస్కృత శ్లోకాన్ని ఉపయోగించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ లో ట్రోల్స్ చేస్తున్నారు. అయితే మరోవైపు, పురాణాల ప్రకారం శివపార్వతుల కుమారుడైన కార్తికేయుడు హిమాలయాల్లో జన్మించాడని, దేవుడిని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేమని మరికొందరు నెటిజన్లు నాగవంశీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఈ సున్నితమైన భక్తిరస సబ్జెక్ట్‌ను సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించాలని పలువురు మేకర్స్‌ను కోరుతుండగా, కేవలం ఒక్క పోస్టర్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని ఎన్టీఆర్ అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్ర వివాదంపై హారిక అండ్ హాసిని క్రియేషన్స్ టీమ్ ఇంకా ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న క్రేజ్ మరియు అంచనాలు మాత్రం దేశవ్యాప్తంగా రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి.





# నాగబంధంలో అద్భుతమైన పాత్ర నాది

## నటి నభా నటేశ్ ఆసక్తిక విషయాలు వెల్లడి

నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో నేను కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని నటి నభా నటేశ్ అన్నారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానని కథానాయిక నభానటేశ్ తెలిపారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం. ఈ సినిమా కోసం దాదాపు 10 సెట్స్ నిర్మించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపిస్తుంది. అక్కడ చిత్రీకరణ జరిగినన్ని రోజులూ మేమంతా నియమాలతో పనిచేశాం. పూర్తిగా శాకాహారమే తిన్నాం. రోజూ పూజ తర్వాతే అక్కడ చిత్రీకరణ మొదలయ్యేది. ఈ సినిమా నిర్మాణం, ప్రచారం నిర్మాతల అభిరుచికి అద్దం పడుతుందని నభా అన్నారు.

# సమంత ప్రెగ్నెంట్ అని తెలిసాక జాగ్రత్త పడ్డాం

## మా ఇంటి బంగారం షూటింగ్‌పై నందినిరెడ్డి వెల్లడి



అగ్ర కథానాయిక సమంత తల్లి కానున్న విషయం తెలిసాక..మా ఇంటి బంగారం' షూట్‌లో ఆమె కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నామని దర్శకురాలు నందినిరెడ్డి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో సమంత ఈ గుడ్‌న్యూస్ తనకు చెప్పారని.. ఎవరికీ చెప్పొద్దన్నారని 9 గంటలకు షూట్ ప్రారంభమవుతుందంటే సమంత కచ్చితంగా ఆ సమయానికి సెట్‌లో ఉంటారు. ఈ చిత్రంలో తస్సాదియా సాంగ్ షూటింగ్ అప్పుడు సమంతకు జ్వరం వచ్చిందని 11.30కు వస్తారని అన్నారు. నాకేమో టెన్షన్.. మొదట ఈ పాట 4 రోజులు చేయాలని అనుకున్నాం. షెడ్యూల్ కారణంగా రెండు రోజులకు కుదించాల్సి వచ్చింది. ఒకవైపు సామ్ హెల్త్ బాలేదు.. ఎలా పూర్తవుతుందా అని టెన్షన్ పడ్డాను. చెప్పినట్లే 11.30కు వచ్చి షూట్ కంప్లీట్ కాగానే వెళ్లిపోయింది. మళ్లీ రెండోరోజు రాగానే జ్వరం తగ్గిందా.. ఎందుకు అలా తరచూ వస్తోంది అని అడిగాను. 'జ్వరం కాదు.. నేను ప్రెగ్నెంట్‌ని. ఈ విషయం ఎవరికీ చెప్పకు' అని సమంత చెప్పింది. నాకు చాలా ఆనందం వేసిందని నందినిరెడ్డి అన్నారు. సమంత నాకు ఆ మాట చెప్పగానే డ్యాన్స్ మాస్టర్ దగ్గరకు వెళ్లి ఆమెకు ఆరోగ్యం బాలేదు. తనతో ఎక్కువ రిహార్సల్స్ చేయించొద్దు అని చెప్పాను. చిన్నచిన్న స్టెప్స్‌తో కంటిన్యూ చేద్దామని చెప్పా. సమంత మార్నింగ్ సిక్‌నెస్‌తోనే ఆ పాట పూర్తి చేసింది. కార్ యాక్సిడెంట్ సీన్, ఛేజింగ్ సన్నివేశం కూడా తర్వాత షూట్ చేసినవే. చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. 3.30 తర్వాత నీడలో షూట్ చేశాం. ఆమె ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా చూసుకున్నాం అని నందినిరెడ్డి చెప్పారు. సమంతను బెస్ట్‌గా చూపించాలనే ఏకైక ఉద్దేశంతోనే ఈ చిత్ర బృందమంతా వర్క్ చేసినట్లు తెలిపారు.

# టాక్సిక్ ఓ అద్భుతమైన అనుభం

## నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు




'కేజీఎఫ్' చిత్రాల విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంపై నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన 9 నిమిషాల కట్‌ను వీక్షించిన ఆమె, సినిమా విజువల్ ట్రీట్‌గా ఉండనుందని స్పష్టం చేశారు. ఈ సినిమాలో యశ్‌తో కలిసి పనిచేసిన తర్వాత, నేను ఆయనకు అభిమానిని అయ్యాను. అంతకుముందు ఆయనొక పెద్ద స్టార్, ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది అని మాత్రమే నేను అనుకునేదాన్ని. కానీ ఆయన పని చేసే విధానాన్ని, పనిపై ఆయనకున్న అంకితభావాన్ని కళ్లారా చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటారు. ఇటీవలే ఇందులో చిన్న సన్నివేశం చూశాను. నేను ఇప్పటి వరకూ అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదు. ఆ సన్నివేశాలు అభిమానులకు కచ్చితంగా నచ్చుతాయని హ్యూమా అన్నారు. ఆగస్టు 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ముస్తాబైన ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించారు. కియార, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma